# <u>పత్రికా ప్రకటన</u>

తేది.29.06.2018.

## <u>మోటారు సైకిళ్ళ చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్ట్</u>

***5 కేసుల్లో సుమారు రూ.1.22 లక్షల విలువైన 5 మోటారు సైకిళ్ళు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.29.06.2018న సిసిఎస్ పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో విజయవాడ, పడవల రేవు సెంటర్ వద్ద ఒక వ్యక్తిని మరియు కామయ్యతోపు సెంటర్ వద్ద ఇద్దరు వ్యక్తులను వ్యక్తులను అదుపులోకి తీసుకుని మారుతాళాలు ఉపయోగించి మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు రూ.1.22 లక్షల విలువైన 5 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ భవానీపురానికి చెందిన 35 సంవత్సరాల వ్యక్తి ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా వచ్చే సంపాదన తన జల్సాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో ది.05.04.2018వ తేది మధ్యహ్నం సమయంలో మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాచవరం డౌన్ బస్టాప్ సమీపంలో పార్క్‌చేసి ఉన్న హోండా యాక్టీవాను మారుతాళాం ఉపయోగించి దొంగలించాడు. ది.30.04.2018వ తేది రాత్రి సయయంలో అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లూనాసెంటర్ సమీపంలో పార్క్ చేసిన హోండా సి.బి ట్విస్టర్ బైకును మారుతాళామును ఉపయోగించి దొంగిలించడం జరిగింది.

కామయ్యతోపుకు చెందిన ఇద్దరూ స్నేహితులు. వారి జల్సాలకు అలవాటుపడి వాటిని తీర్చుకొను నిమిత్తం తేలికగా డబ్బులు సంపాదించాలని, ఇద్దరు బైకు దొంగతనం చేసి వాటి ద్వారా వచ్చే సంపాదనతో వారి జల్సాలు తీర్చుకోవచ్చునుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ కలసి విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలలో పార్కింగ్ చేసిన బైకులను దొంగతనాలకు పాల్పడ్డారు. ది.14.02.2018వ తేది రాత్రి సమయంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కృష్ణానగర్ సెంటర్, బాలాజీ హోటల్ వద్ద పార్కింగ్ చేసిన ఫల్సర్ బైకును మారుతాళం ఉపయోగించి దొంగిలించారు. ది.25.02.2018వ తది రాత్రి సమయంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో పైడయ్య వీధిలో, ఆర్.ఎమ్.బి క్వార్టర్ సమీపంలో పార్కింగ్ చేసిన బజాజ్ ఫల్సర్ బైకును మారుతాళాం ఉపయోగించి దొంగిలించారు. ది.18.06.2018వ తేది రాత్రి సమయంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిట్టినగర్, జేమ్స్‌వారి వీధిలో ఒక ఇంటిముందు పార్కింగ్ చేసి ఉన్న బజాజ్ ఫల్సర్-220 బైకును మారుతాళాం ఉపయోగించి దొంగిలించడం జరిగింది.

జరిగిన బైకు దొంగతనాలకు సంబంధించి ఆయా పోలీస్‌స్టేషన్‌లలో బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఆ కేసులను అప్పగించడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.29.06.2018న విజయవాడ నగరంలోని వేరు వేరు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి చోరీకి పాల్పడిన 5 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>స్వాధీనం చేసుకున్న బైకు వివరాలు:</u>**

1) హోండా యాక్టీవా-1 (మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి)
2) హోండా సి.బి.ట్విస్టర్-1 (అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి)
3) బజాజ్ ఫల్సర్‌లు-1 (పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి)
4) బజాజ్ పల్సర్-1 (కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి)
5) బజాజ్ పల్సర్ 220-1 (టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి)

**మొత్తం స్వాధీనం చేసుకున్న బైకులు 5 వాటి విలువ రూ.1.22 లక్షలు.**

--xx--